నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
12 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# చివరిరోజు 'డిజే' ప్రచారం అదుర్స్





**ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారం**

**ఒంగోలు నగరం, రూరల్‌లో మాగుంట, దామచర్ల రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం**

**మహిళలు హారతులు, గజమాలలతో యువత సాదర స్వాగతం**

**కూటమి గెలుపును ఎవ్వరూ ఆపలేరు: ఎంపి అభ్యర్థి మాగుంట**

**ఒంగోలు గడ్డపై టిడిపి జెండా ఎగరేద్దాం: ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చివరిరోజు డిజే ఎన్నికల ప్రచారం అదుర్స్ అనేలా కొనసాగింది. ఒంగోలులో పాటు రూరల్ ప్రాంతాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి రోడ్ షోను చేపట్టారు. ముందుగా ఉదయం ఒంగోలు నగరంలోని 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెంలో రోడ్‌షో నిర్వహించారు. అక్కడ నుండి ఒంగోలు మండలం మిగతా 3లో





12 లో...

## దర్శి ప్రజలకు సేవ చేస్తా

**బటన్ నొక్కటమే.. ప్రజలకు డబ్బులురావు: సినీ హీరో శివాజీ**

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రచారంతో దద్దరిల్లిన దర్శి**

# 13న స్వేచ్ఛగా ఓటు వేయాలి

- ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుని బాధ్యత
- పోలింగ్ విధుల్లో 14 వేల మంది సిబ్బంది
- 2183 పోలింగ్ కేంద్రాలు, 486 సమస్యాత్మక కేంద్రాలు
- ముగిసిన ఎన్నికల ప్రచారం, ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- 12, 13 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేత
- మీడియాతో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు: ఎస్పీ సుమిత్ సునీల్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూములో ఏర్పాటు చేసిన




పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని, ఎలాంటి మిగతా 3లో



## 13న వైకాపా ఫ్యాన్ ఆపి వేయండి

**టంగుటూరు నార్త్ బీసీ కాలనీవాసులు తెదేపాలోకి చేరిక**

**పార్టీ కండువాలు కప్పిన దామచర్ల సత్య**

7 లో...

# ముంపు గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి

**మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను నష్టపరచిన జగన్‌రెడ్డి**

**వైకాపా దౌర్జన్యాలు, కబ్జాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**

**దేనువకొండలో ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి ఎన్నికల ప్రచారం**

అద్దంకి, మేజర్‌న్యూస్: అధికారం చేపట్టిన వెంటనే ముంపు గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ధేనువుకొండ ముంపు గ్రామంలో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ముందుగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నాయ





కులు కార్యకర్తలతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా దారి పొడవు నా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. మహిళలు హారతులు ఇస్తూ మల్లెపూలు చల్లుతూ అడుగడుగునా ఘనస్వాగతాలు పలికారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద మిగతా 3లో

# ఎన్నికల నిర్వహణకు సంసిద్ధమైన జిల్లా ఎన్నికల అధికారి

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో బాపట్ల జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి సంసిద్ధమయ్యామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి మీడియా సమావేశం నిర్వహించారు.ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు వేయడం కొరకు 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులంతా సాయంత్రం నుంచి తమ ప్రచారాలను నిలిపివేయాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకుంటేనే కేవలం ఇంటింటా ప్రచారానికి నలుగురితో కలిసి అభ్యర్థి వెళ్లవచ్చన్నారు. హోర్డింగు లు, పార్టీ గుర్తులు, కరపత్రాలతో ప్రచారాలు చేయరా దన్నారు. ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాలు నిషేధమన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి మూడు వాహనాలు అనుమతిస్తామన్నారు. ఒక్కొక్క వాహనంలో ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని, అలా చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. జిల్లావ్యా ప్తంగా ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్ లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రూ.5.30కోట్ల విలువచేసే మద్యం, బంగారం, వెండి ఆభరణాలు, బహుమతులు, ప్రచార సామగ్రి, తదితరమైన వాటిని సీజ్ చేశామన్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన 735 ఫిర్యాదులను 32 నిమిషాల్లోనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. కోడ్ ఉల్లంఘించిన నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేశామని, 31 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, 42 మంది వాలంటీర్లను తొలగించామ న్నారు. రాజ్యాంగం కల్పించిన ఏంతో విలువైన ఓటు హక్కును పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గత ఎన్నికలలో సుమారుగా 86% ఓటింగ్ జరగ్గా, ప్రస్తుతం మరింత పెరగాలన్నారు. ఓటర్లు చైతన్యవంతులై ఖచ్చితంగా ఓటు వేయాలని ఆయన సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కొరకు సక్షం యాప్ అమల్లోకి వచ్చిందని, ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్నికలు సమీపించినందున ఈసిఐ డ్రైడేగా ప్రకటించడంతో మద్యం విక్రయాలను నిలిపి వేశామని కలెక్టర్ చెప్పారు. రెండు వాహనాలు స్వాధీనం చేసుకోగా, లౌడ్ స్పీకర్ పై 9 కేసులు, అక్రమ మద్యంపై 14కేసులు, మరో 19 మంది మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. పోలింగ్ రోజున బల్క్ ఎస్ఎంఎస్ లు పంపినా, ముందస్తు అనుమతి లేకుండా పత్రికలలో ముద్రించడం, టీవీ చానల్స్ లో ప్రసారాలు చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. 1,030 పోలింగ్ కేంద్రాలలో వెబ్



క్యాస్టింగ్ ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుంచి నిఘా ఉంచుతామన్నారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ యంత్రాలు ఒంగోలులోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుస్తారన్నారు.ఎన్నికల సమయంలో బాపట్ల జిల్లాలో గొడవలు, అల్లర్ల నియంత్రణకు పదివేల మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు అయిదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడరాదన్నారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పోలీస్ పెట్రోలింగ్ టీమ్ లు సంచరిస్తాయన్నారు.మిగిలిన టీమ్ లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. రానున్న 48 గంటలలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని పోలీస్ బలగాలే గాకుండా తమిళనాడు రాష్ట్రం నుండి 250 మంది పోలీసులు,5 బిఎస్ఎఫ్, 3 టి ఎస్ ఎస్ పి, 1 ఐ టి బి పి కంపెనీల సాయుధ బలగాలు జిల్లాలో విధులు నిర్వహిస్తాయన్నారు. జిల్లాలో మొత్తం 913 పోలింగ్ ప్రాంతాలలో 1,510 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు.269 ప్రాంతాలలో 337 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. గతంలో జరిగిన గొడవలు, ఇతర అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకుని, అదనంగా పోలీసు బందోబస్తు నియమించామన్నారు.ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రితో వెళ్లే పోలింగ్ సిబ్బందికి సాయుధ బలగాలు ఎస్కార్ట్ గా వెళ్తాయని ఎస్పీ చెప్పారు. పోలింగ్ తదుపరి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లేంతవరకు అత్యధిక ప్రాధాన్యత కింద ఎస్కార్ట్ ఉంటుందన్నారు. వీరి భద్రతకు ఏటువంటి ఆటంకం కలుగకూడదు, ఒకవేళ ఈ రెండు రోజులు ఎవరైనా ఎక్కడైనా గొడవలకు పాల్పడినా, ఈవీఎంలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించినా, పోలింగ్ సిబ్బందిపై గొడవలకు, దౌర్జన్యానికి పాల్పడితే వారిపై అత్యంత తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ జరిగే రోజున పోలీస్ సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి., మాజీ సైనికులు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఎలాంటి వాహనాలకు అనుమతి లేదన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

## ఓట్ల పండుగలో అందరం పాల్గొందాం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రేపు అందరం ఓటింగ్లో పాల్గొని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం. ప్రతిఒక్కరూ ఓటు వేసి, బాధ్యతాయుతమైన పౌరులుగా నిలబడాలి. ఓటు వజ్రాయుధం ఓటు వేయడం మన హక్కు, బాధ్యత. దానిని విస్మరించడం వల్ల మైనారిటీ ప్రభుత్వాలు ఏర్పడతాయి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే ప్రతి ఒక్కరూ ఓటింగ్లో పాల్గొనాలి. శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తపాలా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఓటింగ్ పై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఓటర్ విధులపై కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ జి వి సత్యనారాయణ,ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయి బాబు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్లు నరసింహా రావు, శరత్ బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కంట్రోల్ రూమ్ లో 08643-297802 టోల్ ఫ్రీ నెంబర్ ను, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. సదరు సమస్యను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణలో పౌరులంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## జగన్ ని మళ్ళీ కోరుకునే వాళ్ళు ఓటు హక్కు వినియోగించుకోండి



బాపట్ల, మేజర్‌న్యూస్: మే నెల 13 వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని ఎంపీటీసీ తాండ్ర కోరారు. ఆంధ్రప్రదేశ్ కి సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరొక్కసారి ఆశీర్వదించాలని ఎంపీటీసీ తాండ్ర కోరారు. బాపట్ల లో పూటకొక పార్టీ మారే నాయకులతో అప్రమత్తంగా ఉండాలని కూడా కోరారు. గతంలో కేవలం ప్రజలకు మేలు జరిగిద్ది అనుకుంటేనే తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే నాయకులు పార్టీలు మారే వారు అని, కానీ ఇప్పుడు మాత్రం పార్టీలు మారటాన్ని ఒక ఫ్యాషన్ గా మార్చుకొని తమ స్వలాభం కోసం స్వార్ధ రాజకీయాలతో పార్టీలు మారటం పరిపాటి అవ్వటమే కాకుండా ఎవరైతే ఎక్కువ సార్లు ఎక్కువ పార్టీలు మారారో వారిని ఏదో పెద్ద నాయకులుగా చిత్రీకరించుకోవటం కూడా చాలా హాస్యాస్పదం అని ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. వైసీపీ కి మాత్రం పార్టీలు మారే నాయకులు యాత్రికులు లాంటి వారేనని నిజమైన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎప్పుడు అలానే జగన్ మోహన్ రెడ్డి వెంటే ఉంటారు అని ఉద్ఘాటించారు. ఎవరూ అడగకుండానే ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన జగన్ మోహన్ రెడ్డి వెంటే ప్రజలు నడవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏదైనా చిన్న చితకా పొరపాట్లు లేక పొరపొచ్చాలు ఉన్నా ఎన్నికల సమయం లో వైసీపీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు.

## జగనన్నకు అండగా ఉంటాం: పెద్దిపోగు కోటేశ్వరరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా మాదిగ సంక్షేమ సంఘం పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లా అధ్యక్షులు వేమవరపు ఏసోబు ఇంటి వద్ద నిర్వహించిన పత్రిక సమావేశం లో మాదిగ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దిపోగు కోటేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా మా మాదిగ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించిన కరపత్రాలను మూడు జిల్లాలకు డప్పు కళాకారులకు, చర్మ కళాకారులకు అందించారు.ఈ మూడు జిల్లాల మాదిగ సంక్షేమ సంఘ కార్యకర్తలను బాపట్లలో సమావేశపరచి నెలరోజుల నుండి నా ఆదేశాల మేరకు కష్టపడుతున్నందుకు మా మూడు జిల్లాల కార్యకర్తలను అభినందిస్తున్నానన్నారు. ఆదేవిధంగా పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లాలో మాదిగ సంక్షేమ సంఘ కార్యకర్తలు డప్పు కళాకారులను, చర్మ కళాకారులను ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా, జగనన్న నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునే భాద్యత మన మాదిగ సంక్షేమ సంఘం పైన ఉందని, జగనన్న గెలిస్తేనే మన డప్పు కళాకారులకు, చర్మ కళాకారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా బాపట్ల జిల్లా నియోజకవర్గాల్లో ఉన్న డప్పు కళాకారులకు, చర్మ కళాకారులకు 7 నియోజకవర్గాల వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ ను, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోన ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## సైకిల్ పంపు గుర్తుకు ఓటెయ్యండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సమాజ్ వాది పార్టీ అభ్యర్థి హనుమంతునిపాడు మండలం నందనవనం గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వర్లు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమం కావాలంటే సమాజ్ వాది పార్టీ సైకిల్ పంపు గుర్తుకు ఓటేసి మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఉత్తరప్రదేశ్‌లో పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ మరెన్నో సంక్షేమ పథకాలు నిర్వహించి పేద ప్రజల మనులను పొంది రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా తమ వంతు సేవ చేయాలని మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా సమాజ్ వాది పార్టీ పోటీ చేయడం జరిగిందని ఎంపీ అభ్యర్థిగా సైకిల్ పంపు ఓటు వేసి వేయించి గెలిపించాలని తెలియజేశారు ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు జాబ్ క్యాలెండర్ రైతులకు రెండు లక్షల రుణ మాఫీ వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేస్తామని మన సొంత మండలం హనుమంతునిపాడు నుంచి ఎక్కువ ఓట్లు వస్తాయని ఆశిస్తున్నానని తెలియ జేశారు.

## అక్రమ మద్యం నిల్వలు గుర్తించి కేసులు నమోదు చేయాలి: డిప్యూటీ కమిషనర్ హేమంత్‌నాగరాజు

నగరం, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో అక్రమ మద్యం నిల్వలు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్‌నాగరాజు ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధి కా రి, రాష్ట్ర ఎస్ఇబి కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఇబి స్టేషన్ పరిశీలనలో భాగంగా స్థానిక ఎస్ఇబి స్టేషన్‌లో క్రైమ్ రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఎస్ఇబి పని తీరును పరిశీలించామని, ఎన్నికల సమ యంలో పని తీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. అక్రమ మద్యం సంఫరా అరికట్టేందుకు తగు చర్యలు తీసుకో వాల ని సిబ్బ ందికి ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ ఇబి సిఐ ఆర్‌యువిఎస్ ప్రసాద్, ఎస్ఐ ఎ. శేషమ్మ, హెచ్‌సి సిహెచ్ రాజు, సిబ్బంది కె. గోపికృష్ణ, కె. శివ కృష్ణ, వై. శివ ప్రసాద్, టి. సుందరయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# 13న స్వేచ్ఛగా ఓటు వేయాలి

**మొదటి పేజీ తరువాయి** ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. పోలింగ్ శాతం పెంచేందుకు వీలుగా ఓటర్లను ఆకర్షించేలా ఆదర్శ (మోడల్) పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, యువత కోసం 6, మహిళల కోసం 4, దివ్యాంగుల కోసం 2 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసిన వాటిలో ఒక్కో ప్రత్యేకత ఉండేలా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీటి సదుపాయం షామియానాలు, ఏర్పాటుతో పాటు ప్రధానంగా విద్యుత్తు సౌకర్యం, దివ్యాంగులు, వృద్ధులు సులువుగా కేంద్రంలోకి వెళ్లేందుకు ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు వారికోసం వీల్ చైర్లు అందుబాటులో ఉంచామన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, మాజీ సైనిక ఉద్యోగులతో క్యూ లైన్లు నిర్వహిణ చేపట్టేలా చర్యలు తీసుకోవడంతో పాటు పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, భోజన వసతి కల్పించేలా ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదికి 48 గంటల ముందు అనగా ఈనెల 11వతేదీ సాయంత్రం 6.00 గంటల నుంచి ప్రచారం ఆపేయాల్సి వుంటుందన్నారు.

### ఎన్నికల ప్రచారం చేస్తే కఠినచర్యలు...

ఈ సైలెన్స్ పీరియడ్‌లో ఎవరు ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 12, 13 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. పత్రికలలో రాజకీయ పార్టీల ప్రకటనల ప్రచురణకు 48 గంటలకు ముందుగానే ఎంసీఎంసి కమిటీ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల ప్రవేశ మార్గం నుంచి 200 మీటర్ల పరిధి పైన మాత్రమే తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని, అయితే ఆ పరిసరాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. నేటి సాయంత్రంతో ప్రచార కార్యక్రమం ముగుస్తున్నందున ఆయా నియోజకవర్గాల్లో బయట నియో జకవర్గాల నుంచి వచ్చిన వ్యక్తులు ఎవ్వరూ ఉండేందుకు వీలు లేదని, లాడ్జిల్లో, ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో ఉండేవారు వెళ్ళిపోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎవైన పిర్యాదులు చేయుటకు గాని లేదా సందేహాలను తెలుసుకొనుటకు ఒంగోలు కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూములో ఏర్పటు చేసిన 08592 288599 టెలిఫోన్ నెంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

### 14 వేల మంది ఎన్నికల పోలింగ్ సిబ్బంది...

ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా జిల్లాలోని అన్నీ నియో జకవర్గాలకు మొత్తం 14 వేల మంది ఎన్నికల పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరు జిల్లాలోని వివిధ బస్ స్టేషన్‌ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించుటకు వెళ్ళు సిబ్బంది కొరకు ఎపిఎస్‌ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడుపుచు న్నారన్నారు.

ప్రత్యేక బస్సులన్నీ ఆయా బస్ స్టేషన్ల నుండి ఉదయం 5 గంటల నుండి బయలు దేరుతాయని కలెక్టర్ తెలిపారు. ఒంగోలు బస్ స్టేషను నుండి ఎస్.ఎన్‌పాడుకు 21, మార్కాపురంకు 3, కొండపికి 5, గిద్దలూరుకు 3, కనిగిరికి 4 బస్సులు నడపడం జరుగుతుందన్నారు. అలాగే పొదిలి బస్‌స్టేషన్ నుండి ఒంగోలుకు 3, దర్శికి 4, కనిగిరికి 3, మార్కాపురానికి 3, కొండపి కి 21 బస్సులు నడపడం జరుగుతుందన్నారు. కనిగిరి బస్ స్టేషన్ నుండి ఒంగోలుకు 3, మార్కాపురంకు 2, గిద్దలూరుకు 2, కంభంకు 3 బస్సులు నడపడం జరుగుతుందన్నారు. అలాగే మార్కాపురం బస్ స్టేషన్ నుండి ఎర్రగొండపాలెంకు 19, దర్శికి 13, గిద్దలూరుకు 4, ఒంగోలుకు 4, కంభంకు 4, దోర్నాలకు 2 బస్సులు నడపడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అలాగే గిద్దలూరు బస్ స్టేషన్ నుండి మార్కాపురంకు 10, ఒంగోలుకు 4, కంభంకు 3 బస్సులు నడపడం జరుగుతుందన్నారు.

### 486 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు...

జిల్లాలో 2183 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటిలో 259 ప్రాంతాలలో 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, పోలింగ్ సందర్భంగా ఈ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక కేంద్ర బలగాలు బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజున పోలింగ్ సరళిని లైవ్ ద్వారా జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించడం జరుగుతుందని, మొత్తం 1589 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా 260 మంది వీడియోగ్రాఫర్లు సహాయంతో పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు చిత్రీకరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ సర్వేలను ప్రసారం చేయకూడదని చెప్పారు. ఎన్నికలకు చివరి 48 గంటల సమయంలో అభ్యర్థులు మీడియా ద్వారా ఏమైనా ప్రకటనలు ఇవ్వాలంటే ముందుగానే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కవరేజీ కోసం వెళ్లే అక్రిడేషన్ కార్డులు కలిగిన పాత్రికేయులను ఆయా పోలింగ్ కేంద్రాలలోని ఓటర్ల క్యూ లైన్ల ఫోటోలు, వీడియోలు తీసుకోడానికి ఎన్నికల సంఘం నిర్దేశించిన భద్రతాపరమైన 100 మీటర్ల దూరం లోపలికి కూడా అనుమతిస్తామని స్పష్టత ఇచ్చారు. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రత్యేక గుర్తింపు కార్డులు ఉంటే పోలింగ్ గది డోర్ వరకు అనుమతిస్తామని, రహస్య ఓటింగ్ విధానానికి భంగం కలగకుండా ఫోటోలు, వీడియోలు కూడా తీసుకోవచ్చని చెప్పారు.

### పోలింగ్‌కు పటిష్ట పోలీస్ బందోబస్తు

### - జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియల భాగంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ వారి మార్గదర్శకాలు అనుగుణంగా కీలక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్‌లు, కేంద్ర బలగాలతో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్.పి తెలిపారు. ఈ రోజు సాయంత్రం నుండి ప్రచారం ముగుస్తున్నందున ఆయా నియోజక వర్గాల్లో ఓటు లేని వారు ఎవరు ఆయా నియోజక వర్గాల్లో ఉండరాదని, ఈ రోజు సాయంత్రం నుండి లాడ్జిలు, హాస్టల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా ఉంటె వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.పి వివరించారు. ఇప్పటి వరకు ఎంసిసి వైలేషన్ కింద 190 కేసులు నమోదు చేయడం జరిగిందని, మొత్తం 5 కోట్ల రూపాయల విలువ గల మెటీరియల్ ను సీజ్ చేయడం జరిగిందని ఎస్.పి తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎస్.పి ఓటర్లను కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి శ్రీలత, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో వైకాపా ప్రభుత్వం ముందంజ



**వైకాపా ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి ,అన్నా పట్టణంలో భారీ బైక్ నిర్వహించిన వైసీపీ శ్రేణులు**

పొదిలి,మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు అమలులో వైకాపా ప్రభుత్వం ముందుంజలో ఉందని ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, వైకాపా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులు అన్నారు.శనివారం స్థానిక మార్కాపురం అడ్డరోడ్ నుండి వారు వైసీపీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నా టిడిపి జనసేన బిజెపి కూటంకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పేద పొడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అన్నా వెంకట రాంబాబులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, ఏపీ ఆర్ గ్రూప్ అధినేతలు ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల ప్రణీత్ రెడ్డి, ఆవుల సంజీవరెడ్డి,ఆవుల జయరాం రెడ్డి, ఆవులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎం సి చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,,శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ చైర్మన్ కంకణాల రమేష్,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా, మండల సేవల అధ్యక్షులు వర్షం ఫిరోజ్ , మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా ,షేక్ మస్తాన్ వలి,మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యనారాయణ, ఎస్సీ సెల్ నాయకులు మల్లెల యోబు తదితరులు పాల్గొన్నారు.

# చివరిరోజు 'డిజే' ప్రచారం అదుర్స్





**మొదటి పేజీ తరువాయి** యరజర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మధ్యాహ్నం సమయంలో సర్వేరెడ్డిపాలెం గ్రామంలో పర్యటించారు. అక్కడ నుండి 7, 8 డివిజన్లలో అనంతరం, 5,6 డివిజన్లలో సాయంత్రం 4.30 గంటలకు ఒంగోలు నగరంలోని గాంధీ రోడ్డు నందు ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌లతో కలిసి రోడ్ షో చేపట్టారు. అడుగడుగునా డిజేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూటమి గెలుపును ఎవ్వరూ ఆపలేరని స్పష్టం అయ్యిందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు గడ్డపై తెలుగు దేశం జెండా ఎగరేద్దాం అన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి ఒంగోలు ఎంపి, ఎమ్మెల్యే సీట్లు అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి



**మొదటి పేజీ తరువాయి**

ఎమ్మెల్యే మాట్లాడుతూ దేనువకొండ గ్రామాన్ని చీల్చి తెదేపాను దెబ్బ తీయాలనుకుంటే కుదరదని అన్నారు. ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో జగన్ రెడ్డి అధికారం చేపట్టి అన్ని వర్గాల ప్రజలను నష్టపరిచారని అన్నారు. వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో ఈ రంగంలోని ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. వైకాపా నాయకుల దౌర్జన్యాలు, కబ్జాలతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రజల ఓటుతో రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోయేలా ఓటర్లు తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

### భూ యాజమాన్యపు హక్కు చట్టం.. రాజ్యాంగ విరుద్ధం

రాష్ట్రంలో అమలు చేయాలని చూస్తున్న భూ హక్కు యాజమాన్యపు హక్కు చట్టం రాజ్యాంగ విరుద్ధమని బాపట్ల తెదేపా న్యాయవిభాగం అధ్యక్షులు బత్తుల రామకోటయ్య అన్నారు. ఈ చట్టం అమలు జరిగితే భూముల యజమాను లకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. చట్ట పరిజ్ఞానం లేని వ్యక్తుల ద్వారా అమలు చేయాలంటున్న ఫ్యూడలిస్ట్ ప్రభుత్వ చర్యల్ని ప్రజలు పసిగట్టాలన్నారు. ఈ చట్టం ద్వారా ఇబ్బందులు పాలు అయ్యేది రైతులు, నిరక్షరాస్యులు, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల వారేనని అన్నారు. సామాన్యులకు అందని ద్రాక్షాలా మిగిలిస్తున్న మోసపూరితంగా తయారుచేసిన ఈచట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు.

# కోన కు రిటైర్మెంట్ ప్రకటించనున్న బాపట్ల ప్రజలు

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: టీడీపీ, బీజేపీ, జనసేన బాపట్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ స్వగృహంలో, వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రచారం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావాలని, ప్రజలందరూ బాధ్యతగా ఓటెయ్యాలని కోరారు. ప్రచారంలో పాల్గొని నరేంద్ర వర్మ విజయానికి మద్ధతు తెలిపిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ ఇదే స్ఫూర్తితో రేపు జరిగే పోలింగ్ లో ఆఖరి ఓటు పోల్ అయ్యే ఆఖరి క్షణం వరకూ ప్రతి ఒక్కా కర్యకర్త, టీడీపి, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పని చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. కోన కు రాజకీయాల నుండి ఈ ఎన్నికల్లో బాపట్ల ప్రజలు విశ్రాంతి కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని, గత అయిదేళ్ల వైసీపి అరాచక పాలనలో జరిగిన అన్యాయాలను గుర్తుంచుకుని, కోన రఘుపతి లాంటి నాయకుడిని ఓడించాలని ఆయన మీడియా ముఖంగా ప్రజలను కోరారు. నిన్న జరిగిన ర్యాలీలో మూడు పార్టీల నాయకుల కష్టాన్ని ప్రజలు పూర్తిగా సహృదయంతో తీసుకున్నారన్నారు. వైసీపీ పాలనలో బాపట్ల ప్రజలు అయిదేళ్లు నరకం చూశారని, ఇలాంటి పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి, ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజుని,

## అన్నం సతీష్ ప్రభాకర్

ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్ధించారు. ఇల్లు కట్టుకోవాలంటే లంచం, కట్టుకున్న ఇంటికి మెరక తోలించుకోవాలన్నా లంచం. ఇలా లంచం లేకుండా అయిదేళ్ల కాలంలో బాపట్లలో ఏ పని జరగలేదని ఆయన వైసీపీని విమర్శించారు. ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులు సైతం పనికోల్పోయి నరకయాతన అనుభవించారని, గంజాయి నిర్మూలన కోసం బాధ్యతగల పదవిలో ఉండి కూడా కోన రఘుపతి ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం శోచనీయం అన్నారు. ఆయన హయాంలో ప్రతి పల్లెకు గంజాయి వ్యాపించి, యువత నిర్వీర్యమైందని రఘుపతిపై అన్నం సతీష్ మండి పడ్డారు.రానున్న అయిదేళ్లు ప్రజలు ఆనందంగా జీవించేలా నరేంద్ర వర్మ పాలన ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎన్ డి ఎ పాలనలో ఇసుక కొనే ప్రసక్తి ఉండదన్నారు. కోన రఘుపతి చేసిన దుర్మార్గాలకు చెక్ పెట్టే డేట్ వచ్చేసిందని టీడీపి మిత్రపక్ష కూటమి గెలుపు పక్కా అని అన్నారు.బాపట్ల లో తన తండ్రి విగ్రహాన్ని పెట్టడం కోసం చీలు రోడ్డులో గల పురాతన ఆలయాన్ని ద్వంసం చేయాలనుకున్న కోన రఘుపతి సరైన మూల్యం చెల్లించుకుంటాడని, ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్తారని అన్నం సతీష్ ప్రభాకర్ మీడియా ముఖంగా



తెలిపారు. జనసైనికులు ఒక్క ఓటు కూడా వృథా కాకుండా చూడాలని పవన్ కళ్యాణ్ త్యాగానికి, ఆయనపై తమకున్న అభిమానానికి నరేంద్ర వర్మ రాజు గెలుపే సమాధానం కావాలని జనసైనికులను ఉద్దేశించి మాట్లాడారు. బాపట్ల టీడీపి కూటమి మిత్రపక్ష ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రచార పర్వం విజయవంతంగా పూర్తి కావడానికి కారకులైన టీడీపి, బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్లలో వైసీపి అరాచకాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ఈ ఎన్నికల్లో కోన రఘుపతిని ఓడించి అయిదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలకు, అక్రమాలకు ప్రతీకారం తీర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజు అనే తనను, తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు.గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టి యువతను పెడదారి పట్టించిన కోన రఘుపతికి ప్రతి తల్లి, తండ్రి సరిగ్గా బుద్ధి చెప్పాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే విద్యాలయాల్లో అద్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక కమిటీగా ఏర్పాటు చేసి, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్ధాలకు యువత బానిసలు కాకుండా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక ఫోర్స్ ను ఏర్పాటు చేసి గంజాయి మూకలపై ఉక్కు పాదం మోపుతాన్నారు.ల్యాండ్ కన్వర్షన్ కోసం ఎకరాకు అయిదు నుండి పది లక్షల రూపాయలను లంచంగా తీసుకున్న కోన రఘుపతి చరిత్ర బాపట్ల మొత్తానికి తెలుసన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అమ్మకాలు చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన కోనరఘుపతి ని ఓడించాలన్నారు.సంకీర్ణ ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ విధానానికి వ్యతిరేకమని, ఈ విధానాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తులను సంరక్షించే అన్ని బాధ్యతలను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రజలకు హామీ ఇచ్చారు.సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజు అనే తనను ఎమ్మెల్యేగానూ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను ఎంపీగా గెలిపించాలని వేగశన ప్రజలను మరోసారి అభ్యర్ధించారు.

## జిల్లాని జల్లెడ పట్టిన ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల జిల్లా లోని చీరాల, పర్చూరు,అద్దంకి నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి.ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణే లక్ష్యంగా పటిష్ట చర్యలు. 144 సెక్షన్ అమలు 5 మించి ఎవరు గుంపులుగా తిరగరాదు.ఈవీఎం లు రవాణా చేసే సమయంలో గాని, పోలింగ్ సిబ్బంది మీద గాని గొడవలు దౌర్జన్యాలకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు జిల్లా ఎస్పీ.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు చీరాల డీఎస్పీ బి. ప్రసాద్ , అద్దంకి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.కృష్ణయ్య సంబంధిత పోలీస్ స్టేషన్ ఏస్.హెచ్.ఓ లు తదితరులు వున్నారు.

## పలువురు వైసీపీలో చేరిక



తాళ్లూరు, మేజర్న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో టీడీపీ నుండి వైస్సార్సీపీలోకి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సమక్షంలో టీడీపీ నాయకులు కీ.శే షేక్.అబ్దుల్ రహమాన్ సన్స్ షేక్ అష్రాఫ్, హసన్ బాషా, అర్షద్, కలాం, వీరితోపాటు 30 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈకార్యక్రమంలో తూర్పు గంగవరం నాయకులు జిల్లా వైసీపీ యూత్ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి. నాగమల్లేశ్వరరెడ్డి, మాజీ ఏఎమ్సీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి షేక్.లతీఫ్, గూడా శ్రీధర్ రెడ్డి, దయానందం, మరియరాజు, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు

మద్దిపాడు, మేజర్న్యూస్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన శనివారం మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేష్ కథనం ప్రకారం పెద్దకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మారెళ్ళ గుంటపాలెంకు చెందిన చెన్నుపాటి వెంకట శేషయ్య అక్రమ మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న 29 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

**మహారాష్ట్ర మద్యం స్వాధీనం ...........**

మహారాష్ట్రానికి చెందిన మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులో గల బొడ్డురాయి సెంటర్లో ఓ ఇంట్లో మద్యం ఉన్నట్లు



సమాచారం అందుకున్న అధికారులు ఆ ఇంట్లో సోదా చేయగా 16 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఇంటి యజమాని గంగా కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా మైనారిటీ నాయకుల ర్యాలీ

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: వైకాపా అభ్యర్థులు కనిగిరి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ శనివారం మండల కేంద్రమైన సియస్ పురం పట్టణంలో మండల వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రహదారి వెంబడి పట్టణంలో పలువీధులలో తిరిగి సంక్షేమపథకాలు అందించిన వైసీపీని గెలిపించండి అని నినాదాలు చేశారు. అనంతరం స్థానిక బస్టాండు కూడలి వద్ద పలువురు మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి అదేవిధంగా రాజకీయ ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చి ముస్లింల ఆర్థికసంక్షేమానికి కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ సంక్షేమ ప్రభు



త్వాన్ని ఆశీర్వదించి వైకాపా అభ్యర్థులు దద్దాలనారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఫ్యాన్ గుర్తుమీద ఓటు వేసి భారీ ఆధిక్యంతో గెలిపించాలని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం నాయకులు, ప్రజాప్ర తిని ధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాటూరివారిపాలెంలో ఎన్నికల ప్రచారం



పొదిలి, మేజర్న్యూస్: నగరపంచాయతీలోని కాటూరి వారి పాలెంలో కూటమి తరపున ఎన్నికల ప్రచారం బెల్లంకొండ విజయలక్ష్మి, శ్రీనివాసరావును నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, మాకినేని వెంకట రమణయ్య, జనసేన లీగల్ సెల్ సంయుక్త కార్యదర్శి ఇనగంటి శైలజ, గంధం నరేంద్ర, వెంకట నారాయణ, వీరానారాయణ, బీసీ నాయకులు యోగయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రవర్మ ,కృష్ణప్రసాద్ ను గెలిపించాలి



కర్లపాలెం, మేజర్న్యూస్: ప్రజల అభ్యున్నతి కోసం శ్రమించే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్రవర్మ ,పార్లమెంట్ అభ్యర్థిగా కృష్ణప్రసాద్ ను గెలిపించాలని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మోహిద్దీన్ బేగ్ ప్రజలను కోరారు.కర్లపాలెం సెంటర్లో శనివారం సమావేశం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర అబివృద్ధికి అహర్నిసలు శ్రమించే కృషివరులు, యువ తకు భవిషత్ గ్యారంటీ రూపకర్త ఆంధ్రరాష్ట్రనికి కాబోయే ముఖ్యమంత్రి , సంపూర్ణమైన సహ కారం అందించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యుల మవుదా మన్నారు. మన పిల్లల భవిషత్ , మన ప్రాంత అభివృద్ధి మన చేతిలో మన ఓటు ద్వార మాత్రమే సాధ్యమని అందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## నరేంద్రవర్మను గెలిపించుకొందాం



కర్లపాలెం, మేజర్న్యూస్: ప్రజలకు నిజాయితీగా సేవా చేసే ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మను శాసనసభ్యులుగా గెలిపించుకొందామని టీడీపీ నాయకులు ,డాక్టర్ పేరలి బాల కృష్ణమూర్తి అన్నారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నెంబర్ 142 వైసిపి బూత్ కన్వీనర్ కాగిత ఏసుబాబు ,బాబావలిలు టీడీపీ నాయకులు డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి సమక్షంలో టీడీపీలోకి చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## టీడీపీలోకి చేరిక



తర్లుపాడు, మేజర్న్యూస్: మండలంలోని కారుమానుపల్లి గ్రామానికి చెందిన 40 వైసిపీ కుటుంబాలు మార్కాపురంలోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, మార్కాపురం శాసనసభ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో తర్లుపాడు మండలం కారుమానుపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు నేడు కొండ రామసుబ్బా రెడ్డి, దొండపాటి అల్లూరి రెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.సి.పిని వీడి టీడీపీ పార్టీలో చేరారు.

## పేస్‌లో కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేస్ కాలేజీలో "షేపింగ్ ది ఫ్యూచర్ ఎక్స్‌ప్లోరింగ్ నేషనల్ ట్రెండ్స్, టెక్నాలజీస్ ఇన్ కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీపై అవగాహనా సదస్సు ఒంగోలులోని స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గోడిబి టెక్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై కు చెందిన టెక్నికల్ ఎక్స్‌పర్ట్ (లీడ్) పి.నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐని ఉప యోగించి భవిష్యత్తును రూపొందించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండ్ డా.ఎం.శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏఐ గురించి ప్రస్తుతం మార్కెట్‌లో ఎక్కువ అవకాశాలు, ఎక్కువ పారితోషకం ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.వి.కె. మూర్తి, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, డైరెక్టర్ అడ్మిషన్స్ డా.ఆర్.వీరాంజనేయులు, డైరెక్టర్ ప్లానింగ్, ఎవాల్యుయేషన్ డా. టి.ఆర్.చైతన్య, సిఎస్ఐటి విభాగాధిపతి ఏస్.శ్రీనివాసరావు, సహ కన్వెనర్ ఏస్.శిరీష పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి



పొదిలి, మేజర్‌న్యూస్: బుత్ లెవల్ అధికారులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహమ్మద్ జియా ఆదేశం మేరకు పొదిలిలోని పలు పోలింగ్ బూత్‌లను ఆర్‌ఓ జియా పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది నేటి సాయంత్రం నుంచి వారి పనులు మొదలవుతుండగా వారికి కావలసిన వసతి, ఆహారం వంటి వాటిపై దృష్టి పెట్టారు. ఎన్నికల విధులు ముగిసేంతవరకు వారికి సౌకర్యాలలో లోపాలు రాకుండా చూడాలని బిఎల్‌ఓలను కోరారు. కేటాయించిన విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ బూత్‌ల సందర్శనలో ఆర్ఐ కె.సుబ్బారావు, వీఆర్వోలు మురళి, నారాయణ, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- ఏడిపిఎస్ నాయకులు చదలవాడ బాల గురవయ్య




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరిచినట్లుగా ఎలాంటి లాభాపేక్ష పొందకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులు చదలవాడ బాల గురవయ్య కనిగిరిలో ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డబ్బులకు, క్వాటర్ బాటిళ్లకు అమ్ముకో వద్దని, వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చారు. పోరాడి రాజులవుతారో అమ్ముకొని ఓడిపోయి బానిసలు అవుతారో నిర్ణయం మీ చేతిలోనే ఉంటుంది అని తెలియజేశారు.

# ఘనంగా రంగభూమి కళాకారుల సాంస్కృతిక వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 83వ నెల కార్యక్రమాలు నేడు ఒంగోలులో సి.వి.ఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో ఘనంగా జరిగాయి. సభకు సభాధ్యక్షులుగా జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ సభ అధ్యక్షులుగా మాట్లాడుతూ 82 నెలలుగా ప్రతినెల రెండవ శనివారం సాంస్కృతి కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ నెలలో మరణించిన టువంటి రంగస్థల, సినీ ప్రముఖులను స్మరించుకు నేటువంటి కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రంగస్థల నటులు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా వీరిని గురించి నాటక నంది అవార్డు గ్రహీత ధేనువకొండ సుబ్బయ్య, కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి, వీరి గురించి వెలనాటి మల్లికార్జునరావు (షార్ట్ ఫిల్మ్ రచయిత, దర్శకులు), ప్రముఖ రంగస్థల నటులు ఎం.రవి కుమార్ గురించి అంగలకుర్తి ప్రసాద్, మేకప్ ఆర్టిస్ట్ పి. వీరాస్వామి గురించి, ఎన్టీఆర్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు సుదనగుంట వెంకటేశ్వర్లు, ప్రముఖ రంగస్థల నటులు కే.వీ.కొండలరావు గురించి నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు, రంగస్థల, సినీ నటులు మాదాల రంగారావు గురించి ప్రముఖ రంగస్థల నటులు దిగ్విజయ్, దర్శకులు దర్శకరత్న దాసరి నారాయణరావు వర్ధంతి సందర్భంగా వారి గురించి సాహితీవేత్త జాలాది మోహన్ మాట్లాడి, వీరందరికీ కూడా ఘనమైనటువంటి నివాళి అర్పించారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైనటువంటి తూర్పునాయుడుపాలెం నివాసి శ్రీగోవర్ధన్‌కు కళాకారులు అందరి తరఫున ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏల్చూరి అనంతలక్ష్మి, వాక సంజీవరెడ్డి, వెంకట్రామయ్య, ఎస్.కే.బాబు, తలాల శ్రీనివాసు, సుబ్బారావు, ఆర్.రత్తయ్య, తదితర కళాకారులు, గాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థుల గెలుపుకు దళితులు అండగా ఉండాలి

### దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ, పార్లమెంటు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గంలో అన్ని దళిత, గిరిజన వాడల్లో ఇంటింటికి తిరిగి ప్రచారంచేసి, జగనన్నను ముఖ్య మంత్రి గా చేసుకొనేందుకు, జగనన్న దళిత గిరిజనులకు చేసిన అభి వృద్ధి పథకాలతో వెంగళరావు ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేసి, ఐక్య వేదిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ, కాంగ్రెస్ కూటములు అమలుకాని, మోసపూరిత వాగ్దానాలతో మనముందుకు వస్తున్న వీరిని తరిమికొట్టాలని రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోడీ ప్రయత్నిస్తుండగా మోడీతో చంద్రబాబు పవన్ కూటమి కట్టి అడ్డగోలుగా ఆంధ్ర రాష్ట్రాన్నివిభజించి రాష్ట్రా న్ని అంధకారంలోకి నెట్టివెసిన వీరిరువురు లను అంబేద్కర్ మనకిచ్చిన వజ్రాయుధం ఓటుతో ఓడించి, జగనన్న బలపరచిన సుదీర్ఘ పరిపాలనా దక్షులు, విశాల హృదయులు, అజాత శత్రువు, పేదలపెన్నిధి, ఐదు సార్లు శాసన సభ్యులుగా రెండుసార్లు రాష్ట్ర మంత్రిగా జిల్లాకు యెనలేని సేవలు అందించి నేడు ఆరవ సారి ఒంగోలు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన ఆత్మ బంధువు బాలినేని శ్రీనివాసరెడ్డిని, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుపై మన అమూల్య మైన ఓట్లు వేసి జగనన్నను ముఖ్య మంత్రిగా చేసుకొని మన జీవితాల్లో వెలుగులు నింపుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పట్రా బంగారం, మాల యువసేన జిల్లా అధ్యక్షులు సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నా, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్కేపోగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్‌ను ఓడించండి: మల్లెల వెంకట్రావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డిని దళితులంతా ఓడించి, ఎన్డీయే కూటమికి పట్టం కట్టాలని మాల మహసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. నగరంలోని ఎంపిఏ భవన్లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరంగా దళితులకు రావాల్సిన సంక్షేమం పథకాలను జగన్ నిర్వీర్యం చేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్, భూమి కొనుగోలు పథకం, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు రద్దు చేశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించాలని, ఎస్సి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ఇచ్చే నచ్చిడివి నిలుపుదల చేశారని, కులాంతర మోహాలకు ఇచ్చే ప్రోత్సాహకాలు ఆపివేశారన్నారు.. కార్మిక సంక్షేమ పథకం రద్దు, చంద్రన్న బీమా రద్దు. ఎస్సీ, ఎస్టి కారుణ్య నియామకాలు నిలిపివేశారన్నారు. ఎస్సి, ఎస్టేట్ ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలలో రిజర్వేషన్లు అమలు చేయటం లేదన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్, సుధాకర్ బట్టలు ఊడదీయించి పిచ్చివానిగా ముద్ర వేసి చనిపోయేలా చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో 72 మంది మాలలు హత్యకు గురయ్యారన్నారు. ఈ నేపథ్యంలో వైసిపికి మాలలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టిలకు మేలు జరిగిందని, వచ్చే ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు మాలలు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు కార్యక్రమంలో మాల మహసభ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం

- వైసీపీ అభ్యర్థుల గెలుపుకు దళితులు అండగా నిలవాలి
- మీడియాతో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే దళితుల సంక్షేమం, అభివృద్ధి సాధ్యపడుతోందని, వైసిపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిళ్లా చెన్నయ్య మాట్లాడారు. తెలుగుదేశం బిజెపికి ఎందుకు ఓట్లు వేయాలి అని ప్రశ్నించారు. 1997లో ఏబిసిడి వర్గీకరణ చేస్తాను అంటే అప్పటి మాల మహానాడు అధ్యక్షులు పివి రావు హైదరాబాదులో రాష్ట్రంలోని మాలలందర్నీ ఏకం చేసి ధర్నాకు వెళితే గుర్రాలతో తొక్కించి ముగ్గురు దళితుల ప్రాణాలు తీశారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడికి గాయాలు అయ్యాయన్నారు. చంద్రబాబును ఓడించి బుద్ధి చెప్పాం ఇప్పుడు మళ్లీ చంద్రబాబు వర్గీకరణ విషయాన్ని తెరపైకి తేవడం వెనక ఓట్లు దండుకోవడం కోసం రిజర్వేషన్ రద్దు చేస్తానన్న బిజెపిని తోడు తెచ్చుకొని అధికారం కోసం రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపితో కలవడం సిగ్గుచేటు అనే ఎద్దేవా చేశారు. ఈ మధ్య జరిగిన మణిపూర్ ఘటనను మరువక ముందే మన రాష్ట్రంలో కులం కుంపటి పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిజెపిని తెలుగుదేశం పార్టీని ఓడించాలని రాష్ట్రంలో ఉన్న మాలలందరకు పిలుపునిచ్చారు. దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు అని మాట్లాడిన చంద్రబాబుకు మా దళిత నాయకులు మద్దతు ఇవ్వడం బాధాకరమన్నారు. ఈ రాష్ట్రంలో దళితులు బాగా బ్రతకాలి అన్న మన పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకోవాలన్న జగన్ ప్రభుత్వాన్ని మళ్లీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు వైసిపి అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని దళిత సమాజానికి విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేస్తాం

- స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో స్వామి ఎన్నికల ప్రచారం



టంగుటూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలను తగ్గించాలన్న దురుద్దేశంతో పెద్ద ఎత్తున తెల్ల రేషన్ కార్డులను రద్దు చేసిందని, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుంటుందని ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలంలో ఎన్నికల ప్రచారం చివర రోజున స్వామి స్వగ్రామం తూర్పు నాయుడు పాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో మహిళలకు, యువతకు, రైతాంగానికి, విద్యకి, వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



కొండపి నియోజకవర్గం లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను యుద్ధ పాతిపదికన పూర్తి చేసి గ్రామాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో, బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని స్వామి సూచించారు. దామచర్ల కుటుంబం మాగుంట కుటుంబం ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని స్వామి అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. కొండపి నియోజకవర్గం ప్రజల జీవనాడి అయిన సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు సాగునీరు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డి నీ, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్యా పిలుపునిచ్చారు.

## తెదేపాలోకి కొనసాగుతున్న వలసల పర్వం

### మణికేశ్వరం ఎస్సీ కాలనీ, 8వ వార్డు ఎస్టి కాలనీవాసులు తెదేపా లో చేరిక

అద్దంకి, మేజర్ న్యూస్: పోలింగ్ సమయం గడువు సమీపిస్తున్న కొద్దీ తెదేపాలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. పోలింగ్ కు 48 గంటల ముందు కూడా మండలంలోని మనికేశ్వరం గ్రామంతో పాటు పట్టణంలోని ఎనిమిదో వార్డు ఎస్టి కాలనీవాసులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మణికేశ్వరం గ్రామ సర్పంచ్



మందా రూతువేణి నాగయ్య తో సహా 20 కుటుంబాలు పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలోని తెదేపా పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను కలిశారు. వీరందరికీ ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా పట్టణంలోని ఎనిమిదో వార్డ్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన 70 కుటుంబాలు నర్రా శ్రీనివాస బాబు, మాదాల రామాంజనేయులు, నర్రా కాంతయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో మణికేశ్వరం సర్పంచ్ తో పాటు మందా రవి, పౌలు, సుబ్బయ్య, సుబ్బారావు, తిమోతి, యెహోను జకరయ్య, డేవిడ్, ఇసాక్, తదితరులున్నారు.

## మీ అందరికీ పూర్తిఅండగా ఉంటాను

### - ఒక్క అవకాశం ఇవ్వండి, మీ అందరి రుణం తీర్చుకుంటా - ఎన్నికల ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ సమస్యలపై అవగాహన, చేయాల్సిన అభివృద్ధిపై పక్కా ప్రణాళిక తన దగ్గర ఉన్నాయని... ప్రజలు తనను ఆశీర్వదించి ఒక అవకాశం ఇస్తే, అందరికీ మంచి జరిగేలా పాలన అందిస్తానని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మండలం కొండముడుసుపాలెం, మున్సిపాలిటీ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండముడుసుపాలెంలో పెద్ద ఎత్తున నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రంలో వైసిపి పాలన ఎలా ఉందో మీ అందరికీ తెలుసన్నారు. అమరావతిని నాశనం చేసి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి, యువతను పెడదోవ పట్టించి... రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేశారని జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, ప్రత్యేక హోదా, మెగా జాబ్ క్యాలెండర్, 45 సంవత్సరాలకే పింఛన్ లాంటి హామీలన్నీ గాల్లో కలిపేశాడని నాగేశ్వరరావు విమర్శించారు. ఇసుక, గ్రావెల్ దోచుకోవడం, నకిలీ మద్యం, భూకబ్జాలు, హత్యలు, దాడులు, అక్రమ కేసులు.. జగన్ పాలనలో లెక్కలేనంతగా జరిగాయని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్ కు మరోసారి ఓటు వేయొద్దని కోరారు. చంద్రబాబు నాయుడు పాలనకు, జగన్ పాలనకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ప్రజలకు స్పష్టంగా కనిపించిందని, అందుకే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో సంపూర్ణ అభివృద్ధికి తాను హామీ ఇస్తున్నానని, స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి, పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని నాగేశ్వరరావు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం ఖాయమని చెప్పారు. ఇంకా ప్రధాన సమస్యలైన రాళ్లపాడు రిజర్వాయర్ అభివృద్ధి, కందుకూరు పట్టణంలో మౌలిక వసతులు, ట్రాఫిక్ సమస్య, ఇతర సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ అంశాలపై ఇప్పటికే తాను ఒక ప్రణాళిక తయారు చేసుకున్నానని, ప్రజలందరికీ మేలు జరిగేలా ముందుకెళతానని ఆయన స్పష్టం చేశారు. మంచి మనసున్న, సేవాగుణం కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలబడటం మన అదృష్టమని చెబుతూ ఈనెల 13వ తేదీ సోమవారం జరగబోయే ఎన్నికల్లో ఇద్దరికీ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దివి వెంకటేశ్వర్లు, దివి బ్రాహ్మయ్య, దివి కోటేశ్వరరావు, దివి వసంతరావు, దివి రవి, మందలపు మాలకొండయ్య, మందలపు మహేష్, మందలపు రమేష్, మందలపు హరిబాబు, గల్లా మురళి, కాకుమాని బసవేశ్వరరావు, తుమ్మా అంకులు, మాధవ, మల్లికార్జునతదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ప్రచారంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి, రెండు గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంతమాగులూరులో దూసుకుపోతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

- మండలంలో వైసీపీ నుండి భారీ చేరికలు
- 20 పంచాయతీలలో 17 గ్రామాలలో టిడిపి హవా
- మండలం లో 6 నుండి 8000 మెజార్టీ
- ప్రముఖ పాత్ర తేలప్రోలు రమేష్ అట్లా చిన్న వెంకటరెడ్డి దే




సంతమాగులూరు, మేజర్ న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సంతమాగులూరు మండలానికి గతంలో ఫ్యాక్షన్ గడ్డగా పేరు ఉంది గడచిన 35 సంవత్సరాల లో మార్టూరు అసెంబ్లీ నుండి గొట్టిపాటి కరణం వర్గాలు పోటీ చేస్తూ ఉన్నాయి ఎన్నో రాజకీయ హత్యలు జరిగిన సందర్భాలు సంతమాగులూరు మండలంలో చోటుచేసుకున్నాయి అదే సందర్భంలో మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంత రావు కుమారుడు గొట్టిపాటి కిషోర్ బాబుతో సహా ముగ్గురు మిత్రులు హత్యకు గురయ్యారు 1996లో టిడిపి ప్రభుత్వం హయాంలో గొట్టిపాటి హనుమంతరావు పౌర సరఫరాల శాఖ మంత్రిగా పనిచేస్తూ ఉన్నప్పటికీ తన కుమారున్ని కోల్పోయినప్పటికీ హత్య రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు న్యాయస్థానాలపై ఉన్న గౌరవంతో ఆయన మంత్రిగా ఉన్నప్పటికీ హత్య రాజకీయాలను ప్రోత్సహించలేదు అదే వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన గొట్టిపాటి రవికుమార్ మార్టూరు నుండి ఒకసారి అద్దంకి నుండి మూడుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటికీ హత్య రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు రాజకీయ కక్షలకు పోకుండా ఉండడంతో అద్దంకి నియోజకవర్గంలో వ్యక్తిగతంగా గొట్టిపాటి రవికుమార్ తన వ్యక్తిగత ఇమేజ్ను పెంచుకున్నారు కేవలం అద్దంకి నియోజకవర్గం అభివృద్ధిపైనే దృష్టిని పెట్టారు గడిచిన నాలుగు సార్వత్రిక ఎన్నికలలో గొట్టిపాటి వ్యక్తిత్వాన్ని నమ్మిన సంతమాగులూరు ప్రజలు మండలంలోని యువత ఆయనకు జేజేలు పలుకుతున్నారు ఆయన కూడా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు మండలంలో బలమైన వైసీపీ వర్గాలు ఉన్న గ్రామాల నుండి గడచిన మూడు నెలలలో గొట్టిపాటికి జేజేలు పలుకుతూ పోలో మంటూ వందల మంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు సంతమాగులూరు మండల మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ గా పనిచేసిన అట్లా పెద్ద వెంకటరెడ్డి చింతా రామారావు లతో సహా మండలంలోని ఏల్చూరు కొప్పరు మక్కెనవారిపాలెం కుందుర్రు పాత మాగులూరు సంతమాగులూరు పుట్ట వారి పాలెం పరిటాల వారి పాలెం సజ్జాపురం చవిటి పాలెం మిన్నికల్లు తదితర గ్రామాల నుండి వైసీపీ నుండి టిడిపిలోకి భారీ ఎత్తున చేరికలు జరిగాయి ఈ చేరికలు లో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి చేవూరి వాసు రెడ్డి దుద్దేల చిన గాలయ్య సంతమాగులూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ ప్రముఖ పాత్ర పోషించారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో సంతమాగులూరు మండలం లో 6 నుండి 8000 మెజార్టీ గొట్టిపాటి రవికుమార్ పొందనున్నారని బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు

# 13న వైకాపా ఫ్యాన్ ఆపి వేయండి : దామచర్ల సత్య పిలుపు





టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో యువత వైకాపా ఫ్యానును ఆపివేయాలని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన టంగుటూరులో నార్త్ బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు వైకాపా నుండి టిడిపిలోకి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొని 30 కుటుంబాల ముస్లిం యువతను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని వారిని సాధారంగా ఆహ్వానించి వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఎన్డీఏ కోటంలో బిజెపి ఉన్నంత మాత్రాన దాని వలన మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎక్కువ నిధులు సాధించి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకే బిజెపితో పొత్తు పెట్టుకున్నామని తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తీరుతామని తెలిపారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి రాష్ట్ర ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. 13న జరిగే ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంటు వైకాపా ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఫ్యానును ఆపివేయాలని సత్య తెలిపారు. మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులు సరైన టైంలో మంచి నిర్ణయం తీసుకొని టిడిపిలో చేరటం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులంతా కలిసికట్టుగా పని చేసి 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ స్వామిని, టిడిపి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. మాజీఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ టంగుటూరు గడ్డ టిడిపి అడ్డాగా మారుతుందనే విషయములో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. పార్టీలో చేరిన ముస్లిం సోదరులకు వారికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని. తాము కూడా అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. వైకాపా మాటలకు నమ్మి మోసపోయి జగన్ పార్టీకి ఓటు వేయొద్దని ఎన్నికలలో ఫ్యానును చిత్తుచిత్తుగా ఓడించాలని తెలిపారు. కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కామని విజయకుమార్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపిలోకి వలసలు వెల్లువ

### వేంపాడు గ్రామంలో ఎస్.సి కాలనీ నుండి 10 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

### బొప్పిడివారిపాలెంలో 5 కుటుంబాలు టిడిపిలో చేరిక

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలో ప్రతి రోజు వైకాపా ను వీడి టిడిపి లోకి వలసలు పరం పర కొనసాగుతూనే ఉన్నాయి. మండలం లోని వేంపాడు గ్రామం నుండి 10 కుటుంబాలు వై. సి. పి ని వీడి టిడిపి లో చేరారు. ఆ గ్రామానికి చెందిన తాటికొండ పేరయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, బ్రాహ్మయ్య,చల్ల అంకయ్య,మర్రిపూడి రామయ్య, కుంటా బాలు మరో మూడు కుటుంబాలు గంగినేని శ్రీనివాస రావు,సోమేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. అదే విధంగా బొప్పడి వారిపాలెం గ్రామానికి చెందిన 5 కుటుంబాలు వైకాపా ను వీడి టిడిపిలో చేరారు. ఆ గ్రామానికి చెందిన బొప్పాడి గురవయ్య, మరో నాలుగు కుటుంబాలు దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపి లో చేరారు. వారికి టిడిపి కండువాలు వేసి సాధారం గా పార్టీ లోకి ఆహ్వానించారు.

## వైభవంగా గొట్టిపాటి జన్మదిన వేడుకలు



దర్శి మేజర్‌న్యూస్: దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలును దర్శిలో ఘనంగా నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జన్మదిన సందర్భంగా దివ్యాంగుల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకటరావు నియోజకవర్గ అధ్యక్షులు పూసల ఓబయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ప్రసాదు, వాసు, రామకృష్ణ మస్తాను తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవు: ఆర్ఓ

దర్శి మేజర్‌న్యూస్. నియోజకవర్గం లోని ఓటర్లు ను ప్రలోబాలకు గురి చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని దర్శి ఆర్. ఓ యం. వి. ఎస్ లోకేశ్వరరావు అన్నారు. ముండ్లమూరు మండలం లోని పోలవరం గ్రామం లో ఓటర్లు కు ఓటు లు డబ్బులు పంచేందుకు వేలుతు సెబ్ అధికారులు కు పట్టుబడ్డారు.కందుల మహేష్ అనే వ్యక్తి వద్ద నుండి 4,86, 000 లక్షలు రూపాయలు నగదు ను స్వాధీనం చేసుకున్నారు. ఎ. పి 40,222 నెంబర్ గల ఇన్నోవా వాహనం ను సీజు చేసి ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

# యువత భవిష్యత్తు టిడిపితోనే సాధ్యం

### దర్శి దశ, దిశ మారుస్తాను

### అన్నదాతలు, ఉద్యోగ, వ్యాపార, అన్ని వర్గాలకు అండగా ఉంటాను: డాక్టర్ గొట్టిపాటి

దర్శి మేజర్ న్యూస్. యువత భవిష్యత్తు టిడిపి తోనే సాధ్యం అని, యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు తోనే సాధ్యం అని దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీ భవిష్యత్తు కోసం వేస్తే ఐదేళ్లు మీకు నేను భరోసాగా నిలుస్తా ...తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు ఖ-ఎన్నికల చివరి ఘట్టంలో ఉన్నాం ప్రతి ఒక్కరూ మీకోసం మీ భవిష్యత్తు కోసం భవిష్యత్తు తరాల కోసం ఆలోచించి ఓటెయ్యండి ఇప్పుడు వేసే ఓటు ఐదేళ్ల ప్రభుత్వం చేసే ప్రజా నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది ప్రజారంజక పాలన కోసం ప్రతి ఒక్కరూ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలి గడిచిన ఐదేళ్లు మనకు అనేక కష్టాలు నష్టాలు బెదిరింపులు బతకడమే కష్టంగా మారిన దుర్భర పరిస్థితులు కనీస వసతులకు దూరంగా దుర్భర స్థితులు తాగునీరు లేక సాగునీరు లేక అల్లాడిన రైతన్న వేదన ....మహిళలకు రక్షణ... లేదు పన్నులు టాక్స్ ల రూపంలో బాదుడు... విద్యుత్ ఛార్జీల పెంపు పెట్రోల్ డీజిల్ పెంపు ..ఇలా ఐదేళ్ల కష్టాలకు విముక్తి లభించే రోజు ఇక కొద్ది గంటలు మాత్రమే ఉంది ఆలోచించి ఓటెయ్యండి నా కుటుంబ సభ్యులారా నా సోదరులారా పెద్దలారా మీ అందరికీ ముఖ్యంగా ఒక మాట చెబుతున్నాను నన్ను మీ బిడ్డగా ఆదరించారు అభిమానించారు నేను దర్శి నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగాను ప్రతి పల్లెకు వెళ్లాను ప్రతి కాలనీకి వెళ్లాను ప్రతి సందుకు వెళ్లాను ప్రతి మహిళను పలకరించాను ప్రతి తాతను అవ్వను పలకరించాను వారి బాధలు విన్నాను వారి సమస్యలు తెలుసుకున్నాను నేను ఒక డాక్టర్ గా ప్రజల నాడి తెలిసిన ఒక మహిళ డాక్టర్ని తల్లి బిడ్డ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే వారి ప్రాణాలు కాపాడిన హృదయం ఉన్న డాక్టర్ని దర్శి ప్రజల నాడిపట్టాను అదే విధంగా ప్రజల కూడా నన్ను సొంత బిడ్డగా ఆదరించారు. నేనైతే మీకు



మాట ఇస్తున్నాను మీరు ఈ ఒక్క సారి నాకు ఓటిస్తే మీరు ఐదేళ్లు స్వేచ్ఛగా జీవించవచ్చని తెలియజేస్తున్నాను. మీ అమ్మాయిగా ఆదరించండి దొనకొండలో వలసలు నివారిస్తాను దొనకొండలో పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేసి ఉపాధి అవకాశా లను మెరుగుపరిచి ఇక బెంగుళూరు హైదరాబాదు యువత వెళ్లకుండా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తాను దర్శి దశ దిశ మార్చేం దుకు నేను కట్టుబడి పని చేస్తాను మా గురించి మీకు తెలుసు గొట్టిపాటి ఆడబిడ్డ ను నేను మా తాత గొట్టిపాటి హనుమంతరావు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మీరు మర్చిపోలేదు అదేవిధంగా మా నాన్న, గొట్టిపాటి నరసయ్య ఓటమి ఎరు గని నాయకుడు ప్రజా సేవకుడు మా బాబాయి గొట్టిపాటి రవికుమార్ ఆ కుటుంబంలో నాలుగో తరం నుండి వచ్చిన మీ బిడ్డను నేను గొట్టిపాటి ఆడబిడ్డ మాట ఇచ్చిందంటే మాట తప్పమని మీ అందరికీ తెలుసు నేను మీ సేవకురాలుగా పని చేస్తాను నియో జకవర్గ కేంద్రమైన దర్శిని అభివృద్ధి దర్శిగా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాను తాగునీటి కష్టాలు లేకుండా ప్రతి ఇంటికి కొళాయిలు పెట్టిస్తాను ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్‌ను పూర్తి చేస్తాను సాంకేతిక విద్యాభివృద్ధికి పాటుపడతాను పార్కులను సుందరీ కరణ చేస్తాను దేవాలయాలను అభివృద్ధి చేస్తాను మైనార్టీలకు అండగా ఉంటాను. భూమిలేని నిరు పేదలకు భూమి ఇచ్చి ఇల్లు నిర్మిస్తాను జర్నలిస్టులకు జర్నలిస్టు కాలనీ ఏర్పా టుచేస్తాను. దొనకొండలో ప్రభుత్వ భూమిని వినియో గించుకొని పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడతాను కురిచేడు ముళ్ళమూరు మండలాల్లో తాగునీటి కష్టాలు తీరుస్తాను రోడ్లు డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతాను నేను ప్రతి సమస్యను తెలుసుకున్నాను ప్రతి గ్రామం పెరిగాను కాబట్టి నాకు సమస్యలపై అవగాహన ఉంది నేను మీ సేవకురాలుగా పనిచేస్తాను కాబోయే ముఖ్యమంత్రి మన కూటమి ప్రభుత్వం అధిపతి నారా చంద్రబాబునాయుడు కూడా దర్శి సభలో మాట ఇచ్చారు మహాలక్ష్మికి భరోసా ఇస్తున్న దర్శి అభివృద్ధికి అండగా ఉంటాము అభివృద్ధి చేస్తామని దర్శిని మార్గదర్శికంగా మార్చేందుకు నేను కట్టుబడి ఉన్నాను మీరు కూడా మీ ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తు కోసం దుష్ట పాలనను అవినీతి పాలనను అరాచక పాలనను కష్టాల పాలనను అంతముందించేందుకు మీ ఆస్తులు రక్షణ లేకుండా మెడపై కత్తి పెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి సైకిల్ గుర్తుపై ఓటెయ్యండి ఇక చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పవన్ కళ్యాణ్ సహకారంతో ఏర్పడే ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం రాజధాని అమరావతి సాధన కోసం పోలవరం కోసం మన అభివృద్ధి కోసం స్వేచ్ఛయుత జీవితం కోసం మీ ఓటు సైకిల్ గుర్తుపై వేయాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా విన్నవించుకుంటున్నాను డీఎస్సీపై తొలి సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం 20 లక్షల ఉద్యోగాలు ప్రతి రైతుకు 20వేల ఆర్థిక సహాయం ప్రతి అవ్వకు ఇంటివద్దే 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ఇలా సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధి లక్ష్యంగా విజన్ ఉన్న నేత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం అభిమానిద్దాం ఆశీర్వదిద్దాం సైకిల్ గుర్తుపై ఓటేయండి దర్శి దశ దిశ మార్చేందుకు నేను కట్టుబడి ఉన్నాను మీరు ఓటు ద్వారా నాకు అవకాశం ఇచ్చి దర్శి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- ఎంపిగా మాగుంటను,ఎమ్మెల్యేగా కందులను గెలిపించండి - రోడ్‌షోలో కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేష్‌రెడ్డి**





పొదిలి,మేజర్‌న్యూస్:చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లా డారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. వైకాపా 5 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు.జగన్ ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని దుయ్యబట్టారు.రానున్న ఎన్నికల్లో ఎంపిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని,ఎమ్మెల్యేగా కందుల నారాయరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్,మాజీ జడ్పిటిసి కాటూరి ఎద్దబాబు,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,కొనకనమిట్ల మండల కన్వీనర్ మోరబోయిన బాబురావుయాదవ్,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,స్వర్ణ గీత,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,తెలుగు యువత రాష్ట్రకార్యదర్శి కామసాని రామిరెడ్డి,గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ పప్పుగౌస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మాజీ ఎంపిటిసిలు డాక్టర్ ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగ్వేరరావు,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,మావిళ్లపల్ల వంటేవ్వర్లు,తాతిరెడ్డి వెంకట్వేరరెడ్డి, మహిళా నాయకురాలు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మహరున్నీసాబేగం,సోమిశెట్టి శ్రీదేవి,రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్మ వెంకటేశ్వరరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ షక్ జిలానీబాష,,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతి షేక్ యాసిన్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,సన్నెబోయిన సుబ్బారావుయాదవ్,పులి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రిని ప్రణాళిక బద్ధంగా తరలించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్**





కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూట్ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన కనిగిరిలో ఆ నియోజకవర్గానికి సంబంధించి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. వర్షం పడినా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయటంపై పలు సూచనలు చేశారు. ఇక్కడికి వచ్చే పోలింగ్ సిబ్బందికి ఈ ప్రాంగణంపై అవగాహన కల్పించేలా సైన్ బోర్డులు, బ్యారికేడ్లు, సీటింగ్, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ, వెహికల్ మేనేజ్మెంట్, సిబ్బందికి భోజనాలు తదితర విషయాల్లో రిటర్నింగ్ అధికారి పి జాన్ ఇర్విన్‌కు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆర్.రామరాజు, సీఐ దాసరి వెంకటేశ్వరావు ఉన్నారు.

# పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పేదలప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలం లోని ఈపూరుపాలెం గ్రామంలో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌తో కల్సి కరణం వెంకటేష్‌బాబు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని తిరిగి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరికూటి అమృతపాణి, జంజనం శ్రీనివాసరావు, బీరక సురేంద్ర, బిట్రా శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ, గోలి ఆనందరావు, పాలపర్తి నాగేశ్వరరావు, గుద్దంటి సుధాకర్, దామర్ల శివయ్య, బాల, మట్టి ఆదిశేషు, దేవరపల్లి కుమార్‌బాబు, బిట్రా కోటేశ్వరరావు, పడవల వెంకటేశ్వర్లు, దేవరపల్లి రమేష్, పటాన్ బాజి, అవ్వారు నాగేశ్వరరావు, ఏటి బాలాజి, మెరవ రమణయ్య, గట్టు రామ్మోహనరావు, జంజనం వేణు, రామనాథం కేశవ, దావూద్ వలి, గొర్ల వెంకటరావు, గుమ్మ నాగమల్లి, ఆకురాతి ఆది, వింజమూరి శ్రీను, గుర్రం సుబ్బు, కాకుమాను రవి, గోలి శ్రీనివాసరావు, కొమ్మనబోయిన గవాస్కర్, జొన్నాదుల శ్రీను తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కరణం వెంకటేష్‌ను గెలిపిద్దాం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌భాబును ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకుడు షేక్ సుభాని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డులో షేక్ సుభాని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్ సుభాని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌బాబుని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బీరక సురేంద్ర తదితర నాయకులున్నారు.

# సైకిలు గుర్తుకు ఓటెయ్యండి, టిడిపిని గెలిపించండి

**- రోడ్డుషోలో ముక్కు ఊహశ్రీ, జయసింహారెడ్డి**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం టిడిపి ఉమ్మడి అభ్యర్థి మానాన్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్రనరసింహారెడ్డి కుమార్తె ఊహశ్రీ, కుమారుడు జయసింహారెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో తండ్రీ ఉగ్రనరసింహారెడ్డికి మద్దతుగా రోడ్డుషో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానరహదారి వెంబడి ప్రచార రథంపై టీడీపీ జనసేన బిజెపి నాయకులతో కలిసి పట్టణంలో రోడ్డుషో నిర్వహించారు. అనంతరం స్థానికసెంటరులో ఊహశ్రీ, జయసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఉమ్మడి మ్యానిఫెస్టోతో వివిధ వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి దోహదపడుతుందని అంతేకాకుండా వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిచిన అయిదు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముక్కు ఊహశ్రీ, ముక్కు జయసింహారెడ్డిల వెంట మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమిని గెలిపించి...సంక్షేమాన్ని సాదిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: కూటమిని గెలిపించి రాష్ట్ర సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధించుకుందామని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఈపూరు పాలెం గ్రామంలో శనివారం ఉమ్మడి కూటమి ఆద్వర్యంలో కుర కోటయ్య కమ్యూనిటీ హాలు నుంచి హైస్కూల్ సెంటర్, మార్కెట్ సెంటర్ వరకు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా



తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, గుద్దంటి చంద్రమౌళి, అవ్వారు సాంబయ్య, అందే ఉమామహేశ్వరరావు, విన్నకోట జగదీష్, ఎర్రాకుల ప్రసాద్, సయ్యద్ ముతహార్ తదితర టిడిపి, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవతా సంస్థ ప్రతిభ స్ఫూర్తి నిస్తుంది

చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థు ప్రతిభకు మానవతా సంస్థ స్ఫూర్తి నిస్తుందని గుంటూరు శాఖ ఛైర్మన్ పావులూరి రమేష్ అన్నారు. స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో శనివారం మానవతా సేవా సంస్థ సీనియర్ సిటిజన్ సమాఖ్య సహాకారం తో శనివారం పదో తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు సన్మాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పావులూరి రమేష్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్, కేజీఎం హైస్కూల్, జడ్‌పిహెచ్‌సిలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహకం అందజేసి, జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కె యల్లమందారెడ్డి, బండారుపల్లి హేమంత్ కుమార్, కె రాజ్ వినయ్‌కుమార్, బత్తుల బ్రహ్మారెడ్డి, నాగవీదభద్రాచారి, వడలి రాధా కృష్ణ, శివకుమార్, కె ఏకాంభరేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేదల సంక్షేమ ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 13వతేది సోమవారం రోజున జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మాజీఎమ్మెల్యే ,వైసీపి నాయకులు కదిరిబాబురావు ప్రజలను కోరారు. శనివారం శీలంవారిపల్లె కదిరి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వైసీపి నాయకులు కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలు పేదల భవిష్యత్తుకు సంభందించినవని పేర్కొంటూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. ఈనెల 13వతేది సోమవారం జరిగే ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు ఓటర్లను బూతులు వద్దకు తీసుకొచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించేలా కార్యకర్తలు కష్టపడాలని తెలిపారు. వైసీపి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని లేనిపక్షంలో సంక్షేమం ఆగిపోతుందని ప్రజలు గమనించి వైసీపీకి ఓటువేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు నిలిచిపోతే పేదలకు ఆర్థికంగా నష్టం వాటిల్లితుందని ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలబడి జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణ యాదవ్‌లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, గోను చంద్రశేఖరరెడ్డి, డి.మాలకొండయ్య, కొట్టే వెంకటనారాయణ, యన్.రాజారత్నం, బి.ప్రభాకర్, పలువురు వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**- ఇద్దరికి గాయాలు**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదో నెంబర్ జాతీయ రహదారి సమీపంలో తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెంది మరో ఇద్దరికి గాయాలైన సంఘటన కే.బిట్రగుంట హైవే సమీపంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన ముద్దు లితీష్ కుమార్‌తో పాటు మరో ఇద్దరు యువకులు అశ్విన్ మహేష్ కలిసి తమ వెంట తెచ్చుకున్న స్కూటీలో ముగ్గురు ప్రయాణం చేస్తూ మళ్లీ తిరిగి వస్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో ఢీకొట్టడంలో రితీష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు అయితే అశ్విన్ మహేష్‌లకు ఒంగోలు రిమ్స్‌లో చికిత్స కొరకు తరలించారు. మహేష్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసి మృతి చెందిన రితీష్‌కు పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా హాస్పిటల్‌కి తరలించినట్టు జరుగుమల్లి ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విలేకరులకు తెలిపారు. జరిగిన విషయాన్ని పోలీసులు మృతి చెందిన రితీష్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు.



# కనిగిరిలో ఎగిరేది పసుపు జెండానే

**- తన తండ్రిని ఎమ్మెల్యేగా గెలిపించండి**

**- ఎన్నికల ప్రచారంలో ఉగ్ర కుమారుడు, కుమార్తె**



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ఫలితాల్లో కనిగిరిలో ఎగిరేది పసుపు జెండానే గెలిచేది డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో మా తండ్రి చేసి చూపిస్తాడని టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కుమారుడు ముక్కు జై సింహారెడ్డి, కుమార్తె ఊహ శ్రీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి కార్యాలయం వద్ద నుంచి పుర వీధులలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. విజన్ ఉన్న నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 13న జరుగబోయే ఎన్నికలలో మా తండ్రి ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు,బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, దయండే శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో సురేష్ ఎన్నికల ప్రచారం

**- కొండేపి వైసీపీ క్యాడర్‌లో గెలుపు ధీమా**

టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండేపి వైసీపీ అభ్యర్థి, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎన్నికల ప్రచారం దిగ్విజయంగా ముగిసింది. నియోజకవర్గంలోకి కొద్దిరోజులు ముందు అడుగుపెట్టినప్పటికి తక్కువ సమయంలోనే ప్రణాళిక వేసుకొని నియోజకవర్గం మొత్తం కలియతిరిగి 112 గ్రామ పంచాయతీల్లో ప్రచారం చేసి క్యాడర్ లో ఉత్సహాన్ని నింపారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా అలుపెరుగకుండా ఆయన చేసిన ప్రచారంతో వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో గెలుపు ధీమా ఏర్పడింది.

**తక్కువ సమయంలో ప్రజల అవసరాలు తీర్చి..**



కొండపి నియోజకవర్గంలోని పలు తారు రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించారు. నియోజకవర్గంలోని మొత్తం 27 రోడ్ల మరమ్మతులకోసం 2 కోట్ల 38 లక్షలు మంజూరు చేశారు. అలాగే ఎన్నోరోజులుగా పెండింగ్‌లో ఉన్న సీఎం ఆర్ఎఫ్ దరఖాస్తులను సీఎం దృష్టికి తీసుకెళ్లి దాదాపు 1కోటి 15 లక్షలను మంజూరు చేయించారు. సొంత నిధులతో బోర్ల మరమ్మత్తులు చేయించటం, కొన్ని గ్రావెల్ రోడ్డు లను



సొంత నిధులతో ఏర్పాటు చేయటం, ట్రై సైకిల్‌లను పంపిణీ చేయటం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.

**సీఎం సైతం ప్రత్యేక దృష్టి..**

కొండపి నియోజకవర్గం పై సీఎం జగన్మోహన్ రెడ్డి సైతం ప్రత్యేక దృష్టి సారించారు. గతను రెండుసార్లు ఓటమిపాలు కావడంతో ఈసారి ఎలాగైనా వైసీపీని గెలిపించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ను కొండేపి కి పంపటమే కాకుండా సీఎం కూడా ప్రచారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. బస్సు యాత్రలో భాగంగా నియోజకవర్గం లోని పొన్నలూరు మండలంలో బస చేసి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఆ తరువాత ఎన్నికల ప్రచారం లో భాగంగా టంగుటూరు బహిరంగ సభలో పాల్గొన్న సీఎం మంత్రి సురేష్ ను గెలిపించాలని చెప్పి క్యాడర్ లో కొత్త ఉత్సహాన్ని నింపారు.

**అన్నింటా ముందంజలో సురేష్..**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి ప్రచారం ముగిసే వరకు అన్ని విషయాల్లోనూ కొండపిలో ఆదిమూలపు సురేష్ ముందంజలో ఉన్నారు. ప్రచారం నిర్వహణలో, నాయకులను సమన్వయం చేసుకోవడంలోనూ, ఓటర్లను చైతన్యం పరచటంలోనూ, వలస ఓటర్లతో మాట్లాడటం, వలస కార్మికులతో హైదరాబాద్ లో సమావేశం ఏర్పాటు చేయటంలోనూ సఫలమయ్యారు. మొత్తానికి కొండేపి వైసీపీలో సురేష్ రాకతో కొత్త జోష్ కనిపిస్తోంది.

# ఓటర్లకు ప్రలోభాలు....!!

**– ఇద్దరి వద్ద డబ్బులు తీసుకున్న అధిక మంది ఓటర్లు...**

**– తమ ఓటును ఏ పార్టీకి వేస్తారో వేచి చూడాల్సిందే..?**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎన్నికల పోలింగ్ మరో రోజు మాత్రమే గడువు ఉండటంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు పార్టీ అభ్యర్థులు ప్రయత్నాలు ప్రారంభించినట్లు టాక్ వినిపిస్తుంది. ఎన్నికల సంఘం ఎక్కడికక్కడ పరిశీలకులను పెట్టినా, రహస్యంగా అభ్యర్థుల తరుపున కొన్ని బృందాలు శుక్రవారం నుంచే ఓటర్లుకు డబ్బు పంపిణీ ప్రారంబించినట్లు చీమకుర్తిలో టాక్ వినిపిస్తుంది. ఎన్నికల సంఘం ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నియమించినప్పటికి తనిఖీలల్లో నగదు, మధ్యం ఇతర వస్తువులను సీజ్ చేసిన దాఖలాలు లేవని అదికారులు తెలుపుతున్నారు. వైఎస్సార్ పార్టీ, టిడిపి లకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారడంతో ఎట్టి పరిస్థితులల్లో గెలవాలన్న ఉద్దేశ్యంతో ఓటర్లకు డబ్బులు ఎరవేస్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. పోస్టల్ బ్యాలెట్‌కు రూ.2 వేల వరకు ఉద్యోగులకు పంపిణీ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. అయితే కొంత మంది ఉద్యోగులు డబ్బులు తీసుకునేందుకు నిరాకరించినట్లు టాక్ వినిపిస్తుంది. చీమకుర్తి పట్టణం మరియు రూరల్ ప్రాంతంలో బహిరంగంగానే డబ్బులు పంపిణీ చేసినట్లు టాక్ వినిపిస్తుంది. చీమకుర్తి పట్టణం మరియు రూరల్ ప్రాంతాలల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తూ స్లిప్‌లతో పాటు రూ.1500 అందించినట్లు టాక్ వినిపిస్తుంది. ఇద్దరి వద్ద డబ్బులు తీసుకున్న అధిక మంది ఓటర్లు తమ ఓటును ఏ పార్టీకి వేస్తారో వేచి చూడాల్సిందే.....

# జగన్ పాలనకు స్వస్తి పలుకుదాం

**- దాదిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ**

పామూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనని మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ అన్నారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు



టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి తిరుపతమ్మ మాట్లాడుతూ 13న జరగబోయే ఎన్నికలలో ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పువ్వాడి జయమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్ (బిల్డర్), టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, బద్దిపూడి మార్కు, వింజం కొండయ్య, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొట్టిపాటిని కలసిన మండల టిడిపి నాయకులు

దర్శి, మేజర్ న్యూస్: దర్శి ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి



డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నీ ముండ్లమూరు మండల టిడిపి నాయకులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె చేతులు మీదగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్చం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కట్ట చిన్న వెంకం బొట్లు, తాళ్ల ఇంద్ర సేన రెడ్డి, బేత పూడి రామారావు, మాజీ సర్పంచ్ బ్రాహ్మశ్వరరావు, రాగి పిండి నాగేశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ జడ్. పి. టి. సి నాగరాజు, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

### రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పిస్తాం

### గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తాం

### మీడియాతో ఎన్నారై ప్రతినిధులు ఓటర్లకు విజ్ఞప్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి, వైద్యం, రంగాలలో తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఎన్ఆర్ఐ టిడిపి ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఒంగోలులోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అనేకమంది ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి ఉన్నత విద్యావంతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలను విదేశాల్లో కల్పించే ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని వారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. మే 13వ తారీకున జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఎన్నారై ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్ఆర్ఐ టిడిపి ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణ, జనరల్ సెక్రటరీ పానుగుమాటి రవి కుమార్, సమన్వయ కార్యదర్శి దాసరి రమేష్ పాల్గొన్నారు.

## మూడో విడత ర్యాండమైజేషన్ : కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ల సమక్షంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ శనివారం ప్రకాశం భవనంలో నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించడానికి ఇప్పటికే పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పి.ఓలతో ప్రత్యేక టీములను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ టీములను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించడానికి ఈ మూడో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. దీని ప్రకారమే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి వీరికి పోలింగ్ సామాగ్రి ఇచ్చి ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపిస్తారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా, డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథులకు అండగా నిలవండి : దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్: అనునిత్యం ప్రజల బాగోగులను, వారి సాధక బాధలకు అండగా నిలుస్తున్న సంక్షేమ సారథులు జనసేన బిజెపి కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య పిలుపునిచ్చారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో శనివారం దామచర్ల సత్య మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పాలనవల్ల రాష్ట్ర యువత చెడు మార్గంలో వెళుతున్నారని సత్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డ 60 రోజుల్లోనే చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ విడుదల చేసి నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ శాఖల్లో అవకాశం కల్పిస్తారని సత్య అన్నారు. అదేవిధంగా జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు ప్రోత్సహించి యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించడం తోపాటు జిల్లాలో ఫార్మా హబ్‌గా మార్చి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుడతాం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తాయని సత్య భరోసా ఇచ్చారు. కొండపి నియోజకవర్గం ప్రజలకు జీవనాడి అయినా సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా తాగు సాగు నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామని సత్య తెలిపారు. కొండపి నియోజకవర్గ అభివృద్ధికి దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని సత్య అన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయడంతో పాటు, అన్ని గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి పారిశుధ్యానికి పెద్దపెట్ట వేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 32 రహదారులకు అనుమతులు వస్తే వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక 32 గ్రామాలకు రోడ్ల నిర్మాణ పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు, రైతాంగానికి మొదటి ప్రాధాన్యత నిస్తూ, మహిళలు యువత ఆర్థిక ఎదుగుదలకు రెండో ప్రాధాన్యత తోటి వరసగా అన్ని వర్గాలను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, దానికి దామచర్ల సత్య ఎల్లప్పుడూ అండగా నిరుస్తారని అన్నారు.

గత 50 రోజులుగా ఓటమి అభ్యర్థులకు ప్రచారంలో అండగా నిలిచిన టిడిపి జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ నెల 13న సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్య కొండపి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# దర్శి ప్రజలకు సేవ చేస్తా

### ఓటమి భయంతో మా కుటుంబంపై ప్రత్యర్థి నిందలు

### మా కుటుంబంలో 14 మంది డాక్టర్లు

### తల్లికి, తోబుట్టువులకు న్యాయం చేయలేని జగన్

### ప్రజలు ఏమైతేనేమి తనకు సంపాదన ముఖ్యం

### రాష్ట్రం లో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు

### మీ మాదిరిగా అవినీతితో సంపాదించలేదు

### బటన్ నొక్కటమే.. ప్రజలకు డబ్బులు రావు: సినీ హీరో శివాజీ

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రచారంతో దద్దరిల్లిన దర్శి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా సేవకే గొట్టిపాటి కుటుంబం అంకితమయ్యిందని గత నలభై సంవత్సరాలు ప్రజా సేవ చేస్తూనే ఉన్నామని, ప్రత్యర్థి ఇరవై సంవత్సరాలు నుంచి ఇక్కడే ఉంటున్నామని తాము లోకల్ అని చెప్పుకుంటున్నాడని ఈ ఇరవై ఏళ్లలో దర్శిలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలో గొట్టిపాటి లక్ష్మి శనివారం సినీ హీరో శివాజీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు తో కలసి ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైకాపా అభ్యర్థి ఓటమి భయంతోనే తమ కుటుంబంపై వైకాపా అభ్యర్థి ప్రెస్‌మీట్‌లు పెట్టి నిందారోపణలు చేస్తున్నాడని, గొట్టిపాటి, కడియాల కుటుంబాలు గురుంచి ఎవరు ఎటువంటి వారో ప్రజలకు తెలుసు అన్నారు. వైకాపా అభ్యర్థి చేసే విమర్శలకు అభివృద్ధి రూపంలో సమాధానం చెబుతానని గొట్టిపాటి అన్నారు. తమ కుటుంబంలో 14మంది డాక్టర్‌లు ఉన్నారని, కష్టపడి సంపాదించుకున్నాం కానీ వైకాపా నాయకులు మాదిరిగా అక్రమాలకు పాల్పడి సంపాదించలేదని చెప్పారు. నియోజకవర్గంలోని 95 పంచాయతీలు, ఆ పంచాయతీ పరిధిలో గల 150 గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించానని, వాళ్ళు సమస్యలు తెలిపారని, ఈ సమస్యలు అన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సినీ హీరో శివాజీ మాట్లాడుతూ తల్లికి, తోబుట్టువులకు న్యాయం చేయలేని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏమి న్యాయం చేస్తాడని, సొంత బాబాయి చంపిన కేసులో నిందితులను కాపాడుతున్నారని అన్నారు. ప్రజలకు ఏమైనా జగన్‌కు పట్టదని పబ్జి గేమ్ ఆడుతూ తన సంపాదన మీదే దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విధ్వంసం, విద్వేషం తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజా ధనం దుర్వినియోగం చేయటం తప్ప ప్రజలకు చేసిన మేలు లేదన్నారు. జగన్ బటన్ నొక్కడం తప్ప ప్రజలు ఖాతాలో డబ్బులు పడటం లేదన్నారు. ప్రజలు మభ్యపెట్టాలని మరోసారి ప్రయత్నంలో ఉన్నారని జగన్ మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. దర్శిలో గొట్టిపాటి ప్రచార ర్యాలీతో దద్దరిలింది. ముందుగా అద్దంకి రోడ్డులోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అక్కడ నుండి ర్యాలీగా గడియార స్థంభం సెంటర్ మీదుగా కురిచేడు రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.

# నన్ను గెలిపించండి...మీ రుణం తీర్చుకుంటా

### చివరి రోజు ఒంగోలులో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఈదా విస్తృత ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నన్ను గెలిపించండి, ప్రకాశం జిల్లాను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఒంగోలు నగరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామ ఎన్నికల ప్రచారం చేశారు. నగరంలోని గాంధీనగర్, ఒంగోలు మినీ స్టేడియం, జైరాంమహల్, శివాలయం సెంటర్, మంగమూరు రోడ్డు మీదుగా ప్రచారం చేశారు. అక్కడ నుండి ఒంగోలు పట్టణంలో గద్దలకుంట, సాయి బాబాగుడి, మంగమూరు, వోపిఎస్ స్కూల్, మర్రి చెట్టు, మినీ స్టేడియం, నుండి నెల్లూరు బస్ స్టాప్, చర్చ్ సెంటర్, చెన్న కేశవ స్వామి పేట, కోర్ట్ సెంటర్, రాజు పానగల్ రోడ్డు, సమత నగర్, మీదుగా కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ జంక్షన్, ఆర్టీసి బస్ స్టాప్ సెంటర్, అద్దంకి బస్టాండు మీదుగా ప్రచారాన్ని కొనసాగించారు.హస్తం గుర్తు చూపిస్తూ రోడ్ షోలో ముందుకు సాగారు. 2014 చంద్రబాబు గెలిస్తే ఆంధ్రప్రదేశ్‌కి మోడీతో మాట్లాడి ప్రత్యేక హెూదా తీసుకొస్తమని ఆనాడు మాటిచ్చారు, కాని ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్న జిల్లా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. నేను లోకల్, జిల్లా గురించి అన్నీ విధాలుగా అను భవం కల్గిన వ్యక్తి, ప్రజల కష్టాలు తెలుసు, రైతుల బాధలు దగ్గర ఉండి చూశానన్నారు. నన్ను గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటాను. హస్తం గుర్తుకు ఓటేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచారంలో పార్టీ నాయ కులు ఉద్దండి మల్లికార్జునరావు, దేవి రెడ్డి, అది నారాయణ రెడ్డి, ఒంగోలు రూరల్ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జాకబ్, ఎస్‌కె రసూల్, గిద్యోన్, సుదర్శి రవి, సిపిఎం పార్టీ నాయకులు చీకటి శ్రీను, తమ్మి శ్రీనివాస్‌రావు, హుసేన్, నగర కార్యదర్శి జీ. రమేష్, శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు టి. సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



ఒంగోలు ప్రజాగళం సభకు విచ్చేసిన తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కుటుంబ సమేతంగా కలిసిన ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్.

– ఒంగోలు, మేజర్‌న్యూస్: